TIMES OF VARTHA (11-02-24)f_times of varha main (13-2).qxd 2/11/2024 10:40 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | ఆదివారం, 11 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 217 | పేజీలు 05 | వెల : 6/-


- ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు
- వ్యవసాయానికి రూ.19.746 కోట్లు
- ఐటీ శాఖకు రూ.774 కోట్లు
- పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు
- విద్యా రంగానికి రూ.21,389 కోట్లు
- మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు
- వైద్య రంగానికి రూ.11,500 కోట్లు
- ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు
- గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,
- మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు
- బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు
- విద్యారంగానికి రూ.21389 కోట్లు
- తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు
- యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు
- వైద్య రంగానికి రూ.11500 కోట్లు,విద్యుత్
- గృహ జ్యోతికి రూ.2418కోట్లు
- విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు
- త్వరలో 15వేల మంది కానిస్టేబుళ్ళ నియామకాలు
- ఆరు గ్యారంటీల అమలుకు 53,196 కోట్లు కేటాయింపు
- త్వరలోనే రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ

# రూ.2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్







వివరాలు 5లో..

- రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం
- రూ.29,669 కోట్ల మూలధన వ్యయం

"తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ను అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.2,01, 178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకాలు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అత్యంత ప్రధానమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తామన్నారు."

హైదరాబాద్,ఫిబ్రవరి10 : తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ను అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకాలు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అత్యంత ప్రధానమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తామన్నారు. గత పాలకులు ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించారు. ప్రణాళిక లేకుండా, హేతుబద్ధత లేకుండా వారు చేసిన అప్పులు ఇప్పుడు పెద్ద సవాళ్లుగా మారాయి. అయితే ప్రణాళికాబద్ధమైన ఆలోచనలతో, సహేతుకమైన కార్యచరణతో ఈ సవాళ్లను అధిగమిస్తామన్నారు. దుబారా వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుందన్నారు భట్టి. కాళే శ్వరం ప్రాజెక్టు లాంటి నిరర్ధకమైన ఆస్తులు పెంచుకుటూ వాటిని తెలంగాణ ప్రజలకు భారంగా చేయడం మా విధానం కాదన్నారు. కేవలం తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందడం, వారు సంతోషంగా ఉండటం మాత్రమే మా లక్ష్యం అన్నారు. దీనికి అనుగుణంగానే తమ ప్రభుత్వ విధానాలు ఉంటాయని బడ్జెట్ లో ప్రతిపాదనలు చేశామన్నారు. గత పాల కుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం ఆర్థిక కష్టాల పాలైందని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను అధిగమించి అభివృద్ధిలో సంతులిత వృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని వెల్లడించారు. రైతుల రుణమాఫీపై ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆయన రైతు రుణమాఫీపై గుడ్ న్యూస్ చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణ మాఫీ పథకాన్ని అమలు చేస్తామని.. రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని.. దీనికి సంబంధించి విధి విధానాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామని స్పష్టం చేశా రు. రాష్ట్రంలోని కౌలు రైతులకు కూడా రైతు భరోసా సాయాన్ని ఇచ్చేందుకు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతుబంధు నిబంధనలు పునఃసమీక్షించి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద రూ.15 వేలు అందిస్తామన్నారు.

## ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

- ఆర్టికల్ 370 తొలగింపుతో పూర్తి రాజ్యాంగం ఆవిష్కృతం
- రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన
- పార్లమెంట్‌లో చివరి రోజు ప్రధాని మోడీ ప్రసంగం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 : ఈ ఐదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరిరోజు సందర్భంగా లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆర్టికల్ 370ను తొలగించడం ద్వారా రాజ్యాంగం పూర్తిగా ఆవిష్కృతమైందని ప్రధాని మోదీ అన్నారు. తద్వారా జమ్మూ కశ్మీర్ ప్రజలకు సామాజిక న్యాయం అందించగలుగుతున్నామని అన్నారు. జీ-20కి అధ్యక్షత వహించే అవకాశం భారత్‌కు దక్కిందని, వ్యవస్థలు మారినా దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎప్పుడూ మారదని చెప్పారు. కరోనా సమయం లో కూడా దేశ కార్యక్రమాలు ఆగిపోనివ్వలేదని దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించారని కొనియాడారు. ఆ సమయంలో ఎంపీలు సైతం తమ నిధులను వదులుకున్నారని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి మరోసారి తీర్మానాలను జాతి పాదాల చెంత అంకితం చేసే అవకాశం వచ్చింది. ఈ ఐదేళ్లు దేశంలో



జరిగిన సంస్కరణలు, పనితీరు, పరివర్తనలతో కొత్త నమ్మకం పెరుగుతోంది.'ఈ ఐదేళ్లు దేశంలో రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ సంబంధించినవి.

మిగతా 5లో..

## మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ

- సచివాలయం, అమరవీరుల స్థూపం అక్రమాలపైనా విచారణ
- విచారణ తరవాత చర్యలు తప్పవు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి10 : మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ జరిపిస్తమని, విచారణ తర్వాతే చర్యలుంటాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరి తాము అబద్ధాల బడ్జెట్ ప్రవేశపెట్టలేదని, వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వనికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. వ్యవసాయం చేయని భూములకు కూడా రైతుబంధు వెళ్తుందన్నారు. బీఏసీకి హరీష్ రావును అనుమతించని అంశంపై రేవంత్ రెడ్డి స్పందించారు. బిఏసీకి హాజరయ్యే పేర్లను బీఆర్ఎస్సే ఇచ్చిందని.. అందులో ఎవరి పెరు ఉంటే వారిని పిలుస్తారన్నారు. హరీష్ రావు అర్ధంపర్థం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గతంలో బీఏసీ లో ఎలాంటి నిర్ణయాలు ఉన్నాయో అవి



అమలు అవుతున్నాయన్నారు. తన భాషపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శల్ని రేవంత్ తిప్పి

మిగతా 5లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
11-02-2024


## కిడ్నాప్ , సైబర్ క్రైమ్‌లపై విద్యార్థులకు అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఇటీవల వాట్సాప్ గ్రూప్లలో, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కిడ్నాప్ ఉదంతాలు ,సైబర్ క్రైమ్‌ల గురించి ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ తెలుగు మీడియం లో విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా రూరల్ సిఐ,ఎడపల్లి ఎస్సై లు మాట్లాడుతూ... కిడ్నాప్ లపై విద్యార్థులు గాని ఇంకెవరైనా గానీ పుకార్లను నమ్మకూడదని,అపరిచిత వ్యక్తులు లను నమ్మకూడదనిఅన్నారు. ఎవరికైనా గాని ఎవరిపైన గాని అనుమానం ఉంటే 100 ఫోన్ నెంబర్ కు డయల్ చేయాలని, సైబర్ క్రైమ్ లకు సంబంధించి అపరిచిత వ్యక్తులతో చాటింగ్ చేయరాదని సూచించారు. తమ బ్యాంక్ అకౌంట్ నెంబర్ వివరాలు ఇవ్వరాదని తెలియజేశారు.ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.


# నిర్లక్ష్యపు నీడలో మిషన్ భగీరథ బిపిటిలు..

### లక్షలాది రూపాయలు నీటిపాలు...?

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నవీపేట్, రెంజల్ మండలల లోని 57 గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని అందించేందుకు అధికారులు కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. మండలంలోని 57గ్రామాల్లోని 14,756 కుటుంబాలకు నీటి సరఫరా కోసం ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చారు. ఇందులో భాగంగా మండలంలో 41కొత్త వాటర్‌ట్యాంకులు, పైప్‌లైన్ల నిర్మాణానికి రూ.21.32 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఈగ్రామాలకు నీటి సరఫరా సక్రమంగా సాగేందుకు బ్రేక్ ప్రెజర్ ట్యాంకు(బిపిటి) లను నిర్మించారు. నవీపేట్, రెంజల్ మండలల లోని కేంద్రం శివారులో ఒక 90 వేల లీటర్ల కెపాసిటీ గల బిపిటిని, నాగేపూర్ గ్రామ శివారులో 40 వేల లీటర్ల కెపాసిటీ గల ఒక బిపిటిని నిర్మించారు. వీటిద్వారా ప్రతీ గ్రామానికి అధిక ఒత్తిడితో నీటి సరఫరా కావాల్సి ఉంటుంది. అయితే లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ బిపిటిలు అధికారుల నిర్లక్షానికి నిలువుటద్దంలా మారాయి. నవీపేట్, రెంజల్,మండల కేంద్రం శివారులోని 90 వేల లీటర్ల కెపాసిటీ గల బ్రేక్ ప్రెజర్ ట్యాంక్ (బిపిటి) మాత్రం వినియోగంలో లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ బిపిటి వల్ల ఎలాంటి ఉపయోగం లేనట్లుగా మారింది. దీనిపై నవీపేట్ మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## ఉన్నతమైన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..

### విద్యార్థులు తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి

### విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఉన్నతమైన విద్యాతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విరంచి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కొంపల్లి మాధవి లత విద్య పేర్కొన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వారి గుర్తుగా పదవ తరగతి ధ్రువ పత్రాలను భద్రపరుచుకోవడానికి ఫైల్స్ లను బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను విశేషంగా అలరించాయి. వేడుకకు విరంచి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కొంపల్లి మాధవి లత విద్య ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు రామున్ని ఆదర్శంగా తీసుకోవాలని రాముడు తల్లిదండ్రులకు ఏ రకంగా గౌరవం ఇచ్చాడు గురువులను ఏరకంగా గురుదక్షిణ చెల్లించాడో విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గౌరవించాలని మనకోసం కష్టపడే తల్లిదండ్రులను ఎప్పటికీ మరువొద్దని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో పయనిస్తూ భవిష్యత్తును ఉన్నత మార్గంలో పెట్టుకోవడానికి గురువుల ఆశయాలను నిలబెట్టాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్ వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ సందర్భంగా గత సంవత్సరంలో 10వ తరగతిలో పది కి పది ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు 2700 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ చక్రవర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.



## కష్టపడి కాదు ఇష్టపడి చదవుకోవాలి

### స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలి

### పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



కష్టపడి కాదు ఇష్టపడి చదువుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘురాజ్ పేర్కొన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని గంజ్ లో గల నారాయణ ఉన్నత పాఠశాల, శ్రీ విజయసాయి జూనియర్, షిర్డీ సాయి మహిళా జూనియర్ కళాశాలల ఫేర్‌వెల్ డే వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నాగ్ నాథ్ తో కలిసి రఘురాజ్ విచ్చేసి మాట్లాడారు. నిరంతరం చదివే వాళ్ళు ఎప్పుడు సక్సెస్ కాలేదని ఆడుతూ పాడుతూ చదివే వారు ఉన్నత శిఖరాలను ఎదుగుతారని అన్నారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని నిరంతరం విజయం వైపు పయనించాలని కోరారు. పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే దశలోనే అన్నిరంగాలపై అవగాహన పెంచుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా రాణించి జీవితంలో పైకి రావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. సమాజంలో విలువలను నేర్చుకోవాలని, జీవితంలో చదువు ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వేదికపై ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రతిపక్ష పార్టీలతో కుమ్మక్కై ఉద్దేశపూర్వకంగా బురదజల్లే ప్రయత్నాలు

### స్థానిక పార్టీ అధ్యక్షులకు సమాచారం ఇచ్చిన తర్వాతనే మీడియా సమావేశాలు నిర్వహించాలి

### పార్టీపై అష్టరాజ్యంగా మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవు

### భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భారతీయ జనతా పార్టీ కి సంబంధించిన నాయకులు ఆయన ప్రాంతాలలో విలేకరుల సమావేశాలు నిర్వహించాలని కునేవారు ముందస్తుగా సంబంధిత మండల పార్టీ అధ్యక్షులకు సమాచారం ఇవ్వాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్ కులచారి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బిజెపి నాయకులు మీడియా సమావేశాలు నిర్వహించాలనుకుంటే గ్రామాలలో కానీ, మండలాల్లో కానీ స్థానికంగా ఉండే మండల అధ్యక్షులకు సమాచారం ఇచ్చిన తర్వాతనే మీడియా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. కొంతమంది నాయకులు వేరే పార్టీ కార్యకర్తలతో కుమ్మక్కై కావాలనే పార్టీ పై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారనీ, బిజెపి పార్టీ మనుగడను ప్రజల్లో నుంచి పోగొట్టే విధంగా మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారని, ప్రధానంగా ఇటీవలే ఓ సీనియర్ నాయకుడు మీడియా సమావేశం నిర్వహించి పార్లమెంట్ టికెట్టు కచ్చితంగా తనకే వస్తుందని మీడియా సమావేశం ఎలా పెడతారు అని ప్రశ్నించారు. ఇప్పటి నుంచి ఎవరైనా పార్టీపై ఎలా పడితే అలా మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. క్రమశిక్షణ పాటించని వారిపైన అధిష్టానానికి ఫిర్యాదు చేశామని, వారిని అధిష్టానమే చూసుకుంటుందని అన్నారు. ఎంతో మంది కార్యకర్తలు కష్టపడి నిర్మాణం చేసుకున్న పార్టీ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తు క్రమశిక్షణ తప్పకుండా ఉండాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి న్యాళం రాజు, పోతన్కర్ లక్ష్మీనారాయణ రాగి నారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం బహిరంగ వేలం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డ పీడీఎస్ బియ్యాన్ని వేలం పాట నిర్వహించిన రెవెన్యూ అధికారులు. శనివారం బోధన్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధర్ సమక్షంలో పీడీఎస్ బియ్యం వేలం పాట చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గంగాధర్ మాట్లాడుతూ 2022సంవత్సరంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకుని జప్తు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా సరఫరాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం జప్తు చేసిన 416క్వింటాళ్ళ 60కిలోల రేషన్ బియ్యం బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందని, 7గురు ఆసక్తి కనబరచి వేలంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. వేలం పాటలో పాడిన ధరల వివరాలు జిల్లా కలెక్టర్, సరఫరాల శాఖ అధికారులకు పంపిస్తామని, వారి సూచనల మేరకు పీడీఎస్ బియ్యాన్ని వేలం పాటలో దక్కించుకున్న వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. నయాబ్ తహసీల్దార్ రాజశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరుణ్, సిబ్బంది ఉన్నారు.

# నిజామాబాద్ మాస్టర్స్ అదుర్స్

### ప్రాతినిధ్యం వహించిన ప్రతి ఒక్కరికి మెడల్ సొంతం

### జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో జిల్లాకు మెరుగైన మెడల్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్







జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో జిల్లా మాస్టర్లు అదరగొట్టే ఫలితాలను సాధించారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో గల గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో జిల్లాకు మెరుగైన పతకాలు లభించాయి. శుక్రవారం ప్రారంభమైన ఈ పోటీలలో మొదటి రోజు శుభారంభం పలికిన జిల్లా మాస్టర్లు రెండవ రోజు సైతం పతకాలు సాధించే పరంపరను కొనసాగించారు. రెండవ రోజు జరిగిన ఈ పోటీలలో 60 ఏళ్ల పై వయసు కేటగిరిలో హంసజీ రావు ఐదు కిలోమీటర్ల వాకింగ్ లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. 30 ఏళ్ల పై వయసు కేటగిరిలో ఐదు కిలోమీటర్ల వాకింగ్ లో సతీష్ సిల్వర్ మెడల్ సాధించాడు. అదేవిధంగా 35 ఏళ్ల పై వయసు గల కేటగిరిలో నరసయ్య బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఇక మహిళల విభాగంలో 50 ఏళ్ల పై వయసు కేటగిరిలో ట్రిపుల్ జంప్ లో ఇందిరా, 35 ఏళ్ల పై వయసు కేటగిరిలో రత్నకుమారి ఇద్దరు గోల్డ్ మెడల్స్ సాధించారు. అదేవిధంగా 40 ఏళ్ల పై వయసు కేటగిరిలో పల్లవి రెడ్డి 100 మీటర్ల హర్డిల్స్ లో సిల్వర్ మెడల్ సాధించారు. 110 మీటర్ల హర్డిల్స్ లో గోపి గోల్డ్ మెడల్, ఉత్తం సింగ్ సిల్వర్ మెడల్ సాధించారు. 35 ఏళ్ల పై వయసు కేటగిరిలో నిర్వహించిన ట్రిపుల్ జంప్ లో దినేష్ వాగ్మారే సిల్వర్ మెడల్ సాధించారు. అయితే గతంతో పోలిస్తే జాతీయ స్థాయి పోటీలలో ఈ సంవత్సరం నిజామాబాద్ జిల్లాకు మెరుగైన ఫలితాలు దక్కాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్లను అందుకున్నారు. జాతీయస్థాయిలో జిల్లాకు మెరుగైన ఫలితాలు దక్కడం పట్ల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శీను నాయక్, బద్దం గోపిరెడ్డి, కె.వి. కిరణ్ కుమార్, నీతా రెడ్డి తదితరులు మెడల్ సాధించిన విజేతలను అభినందించి హర్షం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
11-02-2024


# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

- ప్రభుత్వ భూములను ప్రజల సౌకర్యార్థం వినియోగించాలి
- భూ కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వ భూమికి హద్దులు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి. లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ప్రైవేట్ వ్యక్తుల దృష్టి వాటిపై పడుతుందని, ఫలితంగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటిని పరిరక్షించి ప్రజా అవసరాల కోసం వాటిని వినియోగించాలని స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అబ్దుల్లాపూర్ మెట్ మండల తహాశీల్దార్ రవీందర్ దత్తుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ మండల హత్తిగూడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 12 లో గల ప్రభుత్వ భూమిని అబ్దుల్లాపూర్మెట్ మండల తహాసిల్దార్ తో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హతిగూడ సర్వేనెంబర్ 12 లో 2.33 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నదని,కొందరు ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ భూమిలో ఇటీవల వ్యవసాయ పనులు ప్రారంభించి బోరు సైతం వేయడం జరిగిందన్నారు. మరికొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్స్ చేసి ప్లాట్ల క్రయవిక్రయాలు కొనసాగిస్తున్నారన్నారు. ఇట్టి భూమిలో స్థానిక కౌన్సిలర్ గా మునిసిపాలిటీ నిధులను వినియోగించి క్రీడా ప్రాంగణం నిర్మాణం కొరకు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు, దీంతోపాటు ప్రభుత్వ భూమి పై సర్వే చేపట్టి హద్దులు సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని సంరక్షించాలని పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన రెవెన్యూ అధికారుల నుండి స్పందన కరువైందన్నారు. విలువైన ఈ ప్రభుత్వ భూమిని తమ సొంతం చేసుకోవాలనే కుట్రలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించి ఆ భూమిలో ప్రజలందరికీ ఉపయోగ పడేలా క్రీడా ప్రాంగణం,మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు కృషి చేయాలని,ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడుతున్న ప్రైవేటు వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ పబ్బతి.లక్ష్మణ్,సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాదిరెడ్డిలు అబ్దుల్లాపూర్మెట్ తహాసిల్దార్ రవీందర్ దత్తుకు విజ్ఞప్తి చేయగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని,ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారని వారు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాను పట్టించుకునే అధికారులే లేరా?



# విచ్చలవిడిగా తరలుతున్న ఇసుక

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లాలోని కొల్చారం, హవేలీ ఘన్పూర్, శిల్పచెడు మండలాల్లో మంజీరా తూప్రాన్, వెల్దుర్తి, మాసాయిపేట్, చిన్న శంకరంపేట, కొల్చారం, మెదక్ మండలాల్లో హల్దీవాగులు ప్రవహిస్తున్నాయి. పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు బాగా పెరిగాయి. దీనికి తోడుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు పనులకు ఇసుక అవసర పడుతుంది. ఆయా పనులకు కావలసిన ఇసుకను గుత్తేదారులు అనుమతులు లేకున్నా... ఉన్నాయంటూ అనుమతుల పేరిట యదేచ్చగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అధికారులు మామూళ్ల మత్తులో చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టకుండా, ప్రభుత్వ ఆదాయానికి సహాయ సహకారాలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# పోలీస్ శాఖలో ఏఆర్ పోలీసుల పాత్ర కీలకం

**జిల్లా ఎస్పీ బాలస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్




పోలీస్ శాఖలో ఆర్.బి రిజర్వుడ్ విభాగం పాత్ర చాలా కీలక భాగమని మెదక్ ఎస్పీ బాలస్వామి అన్నారు. మెదక్ జిల్లాలోని ఎస్పీ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్లో డి మొబైలేషన్ భాగంగా ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి పాల్గొన్నారు. జిల్లా సాయుధల విభాగంలో విధులు నిర్వహించే సిబ్బందికి గత 15 రోజుల నుండి డి మొబిలైసెషన్ శిక్షణ ఇచ్చారు. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ప్రత్యక్షంగా పరోక్షంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఏ ఆర్ శిక్షణలో పాల్గొని శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి వివిధ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన భారతరత్న బిరుదు పివి నరసింహారావుకు దక్కడం గర్వించదగ్గ విషయం

**ఓ సి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి**

**పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలతో సత్కారం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఆర్థిక సంస్కరణల పితామహుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భారత మాజీ ప్రధానమంత్రి దివంగత నేత పీవీ నరసింహారావుకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వడం పట్ల ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలతో సత్కరించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ అరుదైన భారతరత్న బిరుదును తెలంగాణ ముద్దుబిడ్డ పీవి నరసింహారావుకు రావడం తెలంగాణ జాతి గర్వించదగ్గ విషయమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న పోస్టల్ స్టాంప్ ని కూడా త్వరలో విడుదల చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా పీవీ నరసింహారావు సేవలు గుర్తించి జాతి గర్వించే విధంగా తెలంగాణ ప్రజల గుండెల్లో ఈ భూమి, ఆకాశం ఉన్నన్ని రోజులు గుర్తుండే విధంగా పీవీ నరసింహారావు కోసం చిరస్మరణీయంగా ఉండే విధంగా గుర్తింపు నివ్వాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. కుటుంబ పరంగా రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా దేశ ప్రధానిగా కావడం తెలంగాణ జాతి గర్వించదగ్గ విషయమని, ఆయన సేవలకు మునుముందు కూడా మంచి గుర్తింపు ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి కొలవి అనిల్ కుమార్, జిల్లా నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్కాపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టి గని శంకర్**



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్ లో దళిత మహిళ పట్ల సభ్య సమాజం తలదాచుకునేలా వ్యవహరించిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టి గని శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తో కలిసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దళితులపైన వివక్ష కొనసాగుతుందని, నిందితులను కఠినంగా శిక్షించి, మహిళకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నడిపొల్ల రామస్వామి, సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు

# చదువును ఇష్టం గా చదవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లా కేంద్రం లోని టి ఎన్ జి ఓ భవన్ లో 10వ తరగతి విద్యార్థులకు జిల్లాలో వున్నా 22 హాస్టల్ ల నుంచి 222 మంది విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలలో మెదక్ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని తరగతిలోని విద్యార్థుల జీవితంలో వెలుగు నింపాలని, చదువు ఇష్టంతో చదివి విజయం సాధించాలని కోరారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సంపత్ పదవి బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సంపత్ పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకుముందు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇక్కడ పనిచేసిన తిరుపయ్య జిల్లా ఎస్బిఐ బ్రాంచ్ కు బదిలీ అయ్యారు . ఆయన స్థానంలో సిద్దిపేట జిల్లా గౌరారం లో పనిచేస్తున్న సంపత్ కు పదోన్నతి కల్పిస్తూ సీఐగా బదిలీ చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. సర్కిల్ పరిధిలో దొంగతనాలు అసాంఘిక కార్యక్రమాలను పూర్తిగా నివారించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# విద్యారంగాన్ని నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

**ప్రతిపాదనలు సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



నూతన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగం బలోపేతం కొరకు ఆశించినంతగా నిధులు కేటాయించకుండా కేవలం (21389కోట్లు) 7.75 శాతం నిధులు కేటాయించి నిరాశపరిచింది. విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దొఖానే తప్పులను సవరించి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నట్లు ఉన్నది. విద్యా రంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరుపున ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సినటువంటి పరిస్థితి నుండి వైదొలగారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం కేటాయించి నటువంటి 500 కోట్ల రూపాయలు కనీస సౌకర్యాలకు సరిపోవని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నా , బడ్జెట్లో వాటి ప్రస్తావన చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు, గత ప్రభుత్వం నోటిమాటకే సరి పెట్టగా, తాజాగా ఈ బడ్జెట్ లో కూడా బి ఆర్ ఎస్ ప్రభుత్వ మాటల మాదిరిగానే సరిపెట్టేలా సంకేతాలు పంపిస్తు న్నారు. ఈ బడ్జెట్లో విద్యారంగం బలోపేతం కోసం విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు విద్యారంగా అభివృద్ధి కోసం ఆశించినంత మేరకు కేటాయింపులు జరగలేదని, తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి, ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలన్నారు. లేనియెడల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులు నిరసనలకు గురి కావల్సి ఉంటుందన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**బడ్జెట్ ను సమర్పించిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



మహమ్మద్ షబ్బీర్ అలీ తెలంగాణ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సెక్రెటరియట్ లోని విలేకరుల సమావేశంలో ప్రజాసంక్షేమానికి అనుకూల బడ్జెట్‌ను సమర్పించినందుకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ) సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ శనివారం అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను సమగ్ర సంక్షేమంగా అభివర్ణించారు. రూ. 2,75,891 కోట్ల బడ్జెట్‌లో, రూ. 98,645 కోట్లు సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించబడ్డాయి.మొత్తం బడ్జెట్‌లో అపూర్వమైన 35.81% ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం కేటా యించబడింది. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూతతో కూడిన అభయ హస్తం (ఆరు హామీలు) అమలు కోసం 53,196 కోట్ల రూపాయలను ప్రతిపాదించినట్లు ఆయన వివరించారు. ఈ హామీల లబ్ధిదారులలో అత్యధికంగా 90-95% మంది షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలకు చెందినవారన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు 85% మంది ప్రభావవంతంగా లబ్ధి పొందుతున్నారని షబ్బీర్ అలీ తెలియచేశారు. కొనసాగుతున్న సంక్షేమ పథకాలను నిరంతరం అమలు చేసేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి ప్రత్యేక కేటాయింపులు చేసిందన్నారు. రూ. 21,874 కోట్లుబీ ఎస్టీ సంక్షేమం - రూ.13,313 కోట్లుబీ మైనారిటీల సంక్షేమం- రూ.2,262 కోట్లు, బీసీ సంక్షేమం- రూ.8,000 కోట్ల పథకాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మేరకు అదనపు నిధులు కేటాయించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంకల్పించడం పట్ల షబ్బీర్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తిరుగులేని నిబద్ధతను బడ్జెట్ ప్రసంగం పునరుద్ఘాటిస్తున్నదని ఆయన ఉద్ఘాటించారు. రైతు వరంగల్ డిక్లరేషన్, హైదరాబాద్‌లో యూత్ డిక్లరేషన్, చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ-ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, హైదరాబాద్‌లో మైనారిటీ డిక్లరేషన్ వంటివి అందులో ఉన్నాయన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ. 1,000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతించిన షబ్బీర్ అలీ, హైదరాబాద్‌లోని పాతబస్తీలో అభివృద్ధిని వేగవంతం చేయడంతోపాటు, ఉపాధిని పెంపొందించేందుకు దాని సామర్థ్యాన్ని ఎత్తిచూపారు. పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్టుకు ఖర్చుతో సహా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి రూ.11,692 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు కేటాయించడం వల్ల మలక్‌పేటలో ప్రతిపాదిత ఐటీ టవర్‌ల నిర్మాణం వేగవంతం అవుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత సాధారణ బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను ఊహించవచ్చని, అయితే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేయనుందనే దానిపై ఓట్ ఆన్ అకౌంట్ విస్తృత ప్రివ్యూను అందిస్తుందని షబ్బీర్ అలీ సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని 44 జాతీయ రహదారి పైన రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నవ్య వయస్సు38 మృతి చెందింది . ఎస్సై సాయికుమార్ వివరాల ప్రకారం.. బిక్కనూర్ కి చెందిన స్వామి గౌడ్. నవ్య దంపతులు రామయంపేట్ నుంచి ద్విచక్ర వాహనంపై బిక్కనూర్ వస్తుండగా వారిని వెనుక నుంచి వచ్చిన కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ఘటనలో నవ్య అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త స్వామి గౌడ్ కు తీవ్ర గాయాలయ్యాయి.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**రాష్ట్ర ఎస్సి ఎస్టి చైర్మన్ బక్కి వెంకయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



రామరెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామానికి చెందిన దళిత అమ్మాయికి దారుణ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టి చైర్మన్ బక్కి వెంకయ్య కోరారు. శనివారం కామారెడ్డి జిల్లా డి.ఎస్.పి ప్రకాశ్, సీఐ రమణ కు ఈ దారుణాన్ని దృష్టిలో పెట్టుకొని ఆమెకు న్యాయం చేయాలని, పరారిలో ఉన్న అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో దళిత సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. బాగయ్య మాదిగ, బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర శివరాజ్, రాష్ట్ర బీఎస్పీ పార్టీ ఈసీ మెంబర్ బాలరాజు, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య, ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు యాదయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బట్టి వెంకటరాములు, ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మాదిగ, రాజకీయ పోరాట సమితి యూత్ అధ్యక్షులు కోటి అశోక్, కొత్తూరు గంగయ్య, అరుణ, లతా, లలిత, జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు విట్టల్, బుల్లెట్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
11-02-2024



## సిఐకి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ ను లింగంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్య క్షుడు లింగారావ్, ఎంవైఎఫ్ యూత్ ఫోర్స్ మెంబర్స్ రాజశేఖర్ రెడ్డి, సంతోష్ శెట్టి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు

## వర్ధన్నపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జి.సూర్య ప్రకాష్

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి.సూర్యప్రకాష్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో ఎవరైనా ఆటంకం కలిగిస్తే, వారిపై కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సహకారాన్ని అందించి, పోలీసులకు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారిస్తానని, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణ నియంత్రణ విషయాల్లో రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం నూతన బాధ్యతలు స్వీకరించిన సిఐకి వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్, జాఫర్ గడ్ ఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది, తదితరులు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ వివోఏ మంజులను సన్మానించిన మహిళా సంఘాలు

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఇటీవల ఉత్తమ వివోఏ అవార్డు స్వీకరించిన కోదాటి మంజులను శనివారం అయినవోలు మండలం పంతిని గ్రామంలోని శ్రీరామ్ వివోలోని ఝాన్సీరాణి మహిళా సంఘం సభ్యులు పూల బోకే అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. అంతేకాకుండా చిన్న సంఘాల సభ్యులు ఏకరూప దుస్తులను ధరించి రావడం ఉమ్మడి వరంగల్ జిల్లాకే తల మాణికంగా నిలిచారని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల లీడర్లు సింగారపు అనుష, ఐలపాక రమ్యతో పాటు ఇతర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాల అభివృద్ధికి చర్యలు: భట్టి

హైదరాబాద్,ఫిబ్రవరి10 : పవిత్ర పుణ్యక్షేత్రాలైన వేములవాడ, బాసర , భద్రాచలం, జమాలాపురం( చిన్న తిరుపతి), ధర్మపురిలను అను సంధానం చేస్తూ టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ దేవస్థానాలను మరింత ఆకర్షణీయంగా, భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన వేలాది ఎకరాల అన్యాక్రాంత భూములను గుర్తించి వాటిని పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజనుల అతిపెద్ద జాతరైన మేడారం జాతరను ఘనంగా నిర్వహించబోతున్నామని.. సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకోవడానికి అన్ని సౌకర్యాలను కల్పించామన్నారు. భక్తులు వీలుగా బంగారం మొక్కలు చెల్లించుకునేందుకు వీలుగా ఆన్ లైన్ పోర్టల్ కూడా ప్రారంభించామన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది.

## శ్రీశైలానికి ఎసి బస్సులు ప్రారంభించిన సిఎం

హైదరాబాద్,ఫిబ్రవరి10 : మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా టీఎస్‌ఆర్టీసీ తెలంగాణ ప్రభుత్వం కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ ఏడాది జూన్ నాటికి 1325 బస్సులను దశలవారీగా వాడకంలోకి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. 712 పల్లె వెలుగు, 400 ఎక్స్ ప్రెస్, 75 డీలక్స్, 138 లహరి/రాజధాని బస్సులున్నాయి. అందులోవాటిలో ఇప్పటికే కొన్ని బస్సులను వాడకంలోకి తెచ్చిన సంస్థ.. తాజాగా మరో 100 బస్సులను ప్రారంభించబోతుంది. కొత్తగా అందుబాటులోకి వస్తోన్న 100 బస్సుల్లో.. 90 ఎక్స్ ప్రెస్ బస్సులున్నాయి. ఇవి మహాలక్ష్మి-ఉచిత బస్సు ప్రయాణ స్కీంకు ఉపయోగపడనున్నాయి. అలాగే, శ్రీశైలం ఘాట్ రోడ్డుకు అనుగుణంగా నడిచే 10 ఏసీ రాజధాని బస్సులను తొలిసారిగా సంస్థ ప్రవేశపెడుతోంది. 11 మీటర్ల పొడువుగల ఈ ఏసీ బస్సుల్లో.. 36 సీట్ల సామర్థ్యం ఉంటుంది. శ్రీశైలానికి వెళ్లే భక్తులు సంస్థ అధికారిక వెబ్ సైట్ ద్వారా సీట్లను ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు.

## అన్నదాతలకు భరోసా ఇవ్వని బడ్జెట్

### రుణమాఫీకి బడ్జెట్‌లో మొండిచేయి

### బడ్జెట్‌పై హరీష్ రావు పెదవి విరుపు

హైదరాబాద్,ఫిబ్రవరి10 : అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రజాపాలన అభాసుపాలు అయ్యిందని చెప్పారు. అన్నదాతలను ఆగం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. అంకెలను మార్చి ఆంక్షలు పెట్టే విధంగా బడ్జెట్ ఉందని హరీశ్ రావు మండిపడ్డారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ. 19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతు భరోసాకు రూ.22 వేల కోట్ల రూపాయలు అవసరమని తెలిపారు. రైతు రుణమాఫీకు బడ్జెట్లో మొండి చేయి చూపారని హరీశ్ రావు మండిపడ్డారు. రైతు బీమాకు కేటాయింపులు ఎక్కడ ? అని నిలదీశారు.

## భక్తులతో అంగరంగ వైభవంగా

# ఏడుపాయల వన దుర్గ ఆలయం

టైమ్స్ ఆఫ్ వార్త - పాపన్నపేట మెదక్

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం వద్ద శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు శుక్రవారం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాఘమ అమావాస్య రోజు గంగా నదిలో భక్తుల పుణ్య స్నానాలు, ఏడుపాయల వన దుర్గ మాత అమ్మవారి దర్శనానికి, తండోప తండాలుగా వచ్చారని ఆలయ వర్గాలు తెలిపారు. భక్తులకు అనుగుణంగా అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల భక్తులు ఏడుపాయలకు చేరుకొని మంజీర నది పుణ్య స్థానాలు చేసి, దుర్గామాతను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఉత్సవాలను ఆలయ చైర్మన్ బాల గౌడ్, ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శుక్రవారం ఉదయం ఐదు గంటలకు ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి, మంగళహారతి, పంచామృతాలు అభిషేకాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు అమ్మవారికి తలనీలాలు, సంతానం కోసం భక్తులు



సంతానగుండంలో స్నానాలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మెదక్ డిఎస్పి ఫణిందర్, పాపన్నపేట ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోస్తు చర్యలు తీసుకున్నారు.

### ఏడుపాయల అభివృద్ధికి తోడ్పడుతాను

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు


మెదక్ జిల్లాలో ఉన్నటువంటి ఏడుపాయల ఆలయానికి, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో తన కుమారుడు మైనంపల్లి రోహిత్ మెదక్ ఎమ్మెల్యేగా గెలుపొందారని, అమ్మవారి క్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. మహాశివరాత్రి జాతరకు రెండు కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరామని, సి ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఏడుపాయలలో సొంత నిధులతో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోవింద నాయక్, జిల్లా నాయకుడు ప్రశాంత్ రెడ్డి, మండల కో ఆప్షన్ గౌస్, ఎంపీటీసీ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత

### అంగన్వాడి భవనానికి మోక్షం కల్పించండి..

### కుల సంఘ భవనాన్ని పునరుద్ధరించండి ..

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కు అంగన్వాడి భవనం కుల సంఘ భవనాన్ని పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేశారు. సదాశినగర్ మండలం దగ్గి గ్రామంలోని గుట్టపై గల ప్రభు స్వామి ఆలయ దర్శనానికి విచ్చేసిన సందర్భంగా ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు



మద్దెల బాగయ్య కలిసి సదాశివా నగర్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో గల అంగన్వాడి భవనాన్ని గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల క్రితం నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయలేకపోవడంతో కుక్కలు పందులు పాములకు నిలయంగా మారి శిథిలావస్థ కు గురవుతుందని అన్నారు. కావున అంగన్వాడి భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఎస్సీ కాలనీలో గల అంగన్వాడీలో పిల్లలకు చదువుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో గత నలభై సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి కుల సంఘ భవనము గోడలు పగుళ్లు ఏర్పడి పెచ్చులోడిపోయి శిథిలావస్థకు చేరింది. గత పాలకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు. కావున కుల సంఘం భవనం పట్ల దయ తలచి నిర్మాణానికి కావాల్సిన ఏర్పాటు చేయగలరని విజ్ఞప్తి చేస్తు స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన కి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో జగ్గ బాలరాజ్, జంగం ప్రభు స్వామి, కోరి బాలరాజ్, కొరి అనిల్, కొరి శీను, కోరి నరేష్, జగ్గ రాజేంద్ర, ఆశ క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# భారత మాజీ ప్రధాని పీవీకీ భారతరత్న

## కృతజ్ఞతగా అయోధ్యలో బాల రాముడి దర్శనం ప్రత్యేక పూజలు

### ప్రధాని నరేంద్రమోడీకీ కృతజ్ఞతలు

### సామజిక కార్యకర్త, పి.వి.సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



భారత మాజీ ప్రధాని కీ.శే.పీవీ నరసింహారావుకీ భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్నను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పిడిశెట్టి రాజు శనివారం అయోధ్యలో కొలువుదీరిన బాలరాముడునీ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకీ



కృతజ్ఞతలు, ధన్యవాదాలను తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 2004లో పి.వి. మరణాంతరం నుండి నేటి వరకు పివి జయంతి, వర్ధంతినీ ఏంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ, ఆయన పేరుతో పండ్లు, బ్రెడ్, రక్తదానం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ, పీవీ నరసింహారావుకీ భారతరత్న ఇవ్వాలనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తరాలు రాసి, విన్నవించుకోవడం జరిగిందన్నారు. పీవికి భారతరత్న ఇవ్వాలనీ 2018లో సైకిల్ యాత్రను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని దృఢ సంకల్పంతో ముందుకు సాగిస్తూ, వంగర నుండి ఢిల్లీ వరకు సైకిల్ యాత్ర చేసి 2019 డిసెంబర్ 27న, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కి పివికి భారతరత్న ఇవ్వాలనీ వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. పీవీ శతజయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా గొప్పగా నిర్వహించగా 2020 జూన్ 28న, పీవీ నరసింహారావు కాలనీ (కోహెడ మండలం, వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ), పీవీ మార్గ్ కోహెడ నుండి హుస్నాబాద్ రోడ్డుకీ నామకరణం చేస్తూ గ్రామంలో ప్రతి నెల పేదవారికి, శుభకార్యాలకు 50కిలోల బియ్యం పంపిణీ చేస్తూ పీవిపై భక్తినీ చాటుకునేవాడినని ఆనందం వ్యక్తం చేశారు. గత ఇరవై ఏళ్లుగా పోరాడిన సుదీర్ఘమైన ఉద్యమ ఫలితం నెరవేరడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ నాయకత్వంలో అయోధ్య బాలరాముడునీ దర్శనభాగ్యం కలగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని రాజు ఆనందం వ్యక్తం చేశారు. పీవీకి, మాజీ ప్రధాని చరణ్ సింగ్, హరిత విప్లవ పితామాహుడు ఏంఏస్ స్వామినాథ్ లకు భారతరత్న ప్రకటన పట్ల భారత కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ జీ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యువత అధ్యక్షులు కోహెడ మండల అధ్యక్షులు కంది సత్యనారాయణ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి అశోక్, ఆవుల సంపత్, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, నీలం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

